సత్యం మందపాటి

# సత్యాన్వేషణ

మధురవాణి అంతర్జాల పత్రిక ధారావాహిక

Sahitya Sourabham Publications
Hyderabad, India

February 2022

© Satyam Mandapati

Type Setting: Satyam Mandapati

Contact info:

e-mail: satyam_mandapati@yahoo.com

Phone Number in USA: 1-512-293-7141

# ఇదండీ వరస...

జీవశక్తి వున్న రచనలు – దీప్తి పెండ్యాల
మా సాహిత్య ప్రయాణం – శ్రీనివాస్ పెండ్యాల
నా మాట – శాయి రాచకొండ
మనోగతం – సత్యం మందపాటి
1. ఎన్నో ప్రశ్నలు
2. గోవులు గర్జించేదెప్పుడు?
3. ఎంత కప్పుకి అంత కాఫీ
4. వైద్యో నారాయణా హరిః
5. హైలాండ్ పార్కులో హైద్రాబాద్
6. భూగోళం బ్రద్దలవుతున్నది
7. బానిసలమండీ బానిసలం
8. సొమ్మొకడిది – సోకొకడిది
9. నాన్నా ఇప్పుడు నన్నేం చేయమంటావ్?
10. స్వర్ణయుగ స్వరమాధురి
11. సినీ స్వర్ణయుగ సాహిత్య మాధురి
12. హీరోగారొస్తున్నారు, హారతి పట్టండి!
13. భాషా 'కోవిడులు' వచ్చారు, జాగ్రత్త!
14. ద్వేషమా! నిన్ను ప్రేమించే వాళ్ళు కూడా వున్నారా?
15. ఎందుకని 'మాయాబజార్' అంత గొప్ప చిత్రమయింది?
16. తెలుగునాట కళాకారులకు గౌరవం వుందా?
17. అఖిల జంతుకోటి ప్రపంచ మహాసభలు!
18. ఏ చరిత్ర చూసినా ఏమున్నది గర్వ కారణం?

# 1. ఎన్నో ప్రశ్నలు...

సిద్ధార్ధుడు ఎంతో సుకుమారంగా, బయట ప్రపంచం చూడకుండా నాలుగు కోట గోడల మధ్యా పుట్టి పెరిగి పెద్దవాడయాడు. దానికి కారణం తండ్రి శుద్ధోధన మహారాజుకి ఆనాటి జ్యోతిష్కులు అతను పెరిగి పెద్దవాడయాక, ఒక సన్యాసిగా అవుతాడని చెప్పటమే. తనలాగా గొప్ప మహారాజు అవవలసిన యువరాజు, అలా సన్యాసి అవటం ఆయనకి నచ్చలేదు. అందుకే ఆయన సిద్ధార్ధుడిని ఇటు జీవితంలోని బాధలకూ, కష్టనష్టాలకూ, మతాలకూ దూరంగా వుంచి ఎంతో జాగ్రత్తగా పెంచాడుట.

పెద్దవాడయాక మొట్టమొదటిసారిగా తన తండ్రికి తెలియకుండా ఒక్కడే బాహ్య ప్రపంచంలోకి అడుగుపెట్టాడు సిద్ధార్ధుడు. ఆరోగ్యం క్షీణించి బాధ పడుతున్న ఒక రోగినీ, వయసుమళ్ళి చావుకి సిద్ధంగా వున్న ఒక ముసలివాడినీ, కొంతమంది ఏడుస్తూ స్మశానానికి మోసుకు వెడుతున్న ఒక శవాన్నీ అప్పుడే చూశాడు సిద్ధార్ధుడు. అది చూశాక అతని మనసు కలతపడింది. అతనిలో ఎన్నో ప్రశ్నలు ఒక్కసారిగా పెల్లుబికాయి.

అసలు జీవితమంటే ఏమిటి? దానికి ఒక అర్ధం అంటూ వున్నదా? అందంగా పుట్టిన, పెరిగిన మానవ శరీరం క్షీణించటం ఎందుకు? రోగాలతో బ్రతుకులు ఎందుకు? చావు అనేది ఎందుకు? ఆ సత్యాన్వేషణలో ఆయన మనసుకి నచ్చిన జవాబులు ఏ గ్రంధంలోనూ కనపడలేదు. ఏ మత ప్రవక్తల దగ్గరా, మేధావుల దగ్గరా సరైన జవాబులు రాలేదు. ఆచార వ్యవహారాల తంతులలో మునిగిపోయిన వారి భావాలు ఆయన సత్యాన్వేషణకి ఉపయోగపడలేదు. తర్వాత రాజ్యపాలనని తృణీకరించి, ఆయన తన ప్రశ్నలకు సమాధానాలు తనే వెతుక్కుంటూ బయల్దేరాడు.

ఇది క్రీస్తు పూర్వం నాలుగు వందల యాభై సంవత్సరాలకి ముందుగా జరిగింది.

o o o

దాదాపు రెండు వేల సంవత్సరాల తర్వాత, శ్రీరంగం శ్రీనివాసరావు అనబడే మహాకవి శ్రీశ్రీకి కూడా, ఈ సత్యాన్వేషణలో ఎన్నో ప్రశ్నలుదయించాయి.

'ఏది చీకటి? ఏది వెలుతురు? ఏది జీవితం? ఏది మృత్యువు? ఏది పుణ్యం? ఏది పాపం? ఏది నరకం? ఏది నాకం? ఏది సత్యం? ఏదసత్యం? ఏది నిత్యం? ఏదనిత్యం? ఏది ఏకం? ఏదనేకం? ఏది కారణం? ఏది కార్యం? ఓ మహర్షీ, ఓ మహాత్మా!' అని ప్రశ్నించాడు.

ప్రపంచంలోని అందరి బాధా ఆయనదే కదా మరి!

o o o

తర్వాత కొన్ని ఏళ్ళకి, చలన చిత్ర వ్యాస మహర్షి సముద్రాలకీ 'జీవిత సత్యాలకి నిర్వచనం' మీద ఇలాటివే ఎన్నో ప్రశ్నలు వచ్చాయి.

'సృష్టి చేసినది దేవుడయితే నాశనాన్ని ఎందుకు సృష్టించాడనీ, వెలుతురు ఇచ్చిన దేవుడు మరి చీకటిని ఎందుకు ఇచ్చాడనీ, కళ్ళు ఇచ్చిన దేవుడే మరి అంధులని ఎందుకు సృజించాడనీ, జీవితాన్ని ఇచ్చిన దేవుడు మరి చావునెందుకు ఇచ్చాడనీ'.. ఇలాటి ప్రశ్నలని ఎన్నో అడుగుతారాయన. ఆ పాటలోనే, ఆయన ఇచ్చిన జవాబు మాత్రం నాకు ఏమాత్రం నచ్చలేదు. 'ఎన్నో వేద శాస్త్రాలు చదివినవారికే ఆ సృష్టి రహస్యం బోధపడలేదు, అల్పబుద్ధితో ఆ జ్ఞానదాతని పరిహాసం చేయకూడదు' అంటారు ఆయన.

మన పిల్లలు ఏదైనా తెలివైన ప్రశ్న అడిగితే, మనకి జవాబు తెలియదు కనుక, 'వెధవా, ఇంతున్నావు ఏమిటా పిచ్చి ప్రశ్నలు, కళ్ళు

# 3. ఎంత కప్పుకి అంత కాఫీ!

'మనలో విలువలు నశించి పోతున్నాయి' అనే మాట ఈమధ్య ఎక్కువగా వినిపిస్తూనే వుంది, కనిపిస్తూనే వుంది.

మన సినిమాల్లోనూ, టీవీలోనూ, పేపర్లలోనే కాక.. రోజువారీ జీవితంలో కూడా రోజు చూస్తున్నవి పరిశీలిస్తే మరి ఆ భావన రాకుండా వుండదు.

ఎక్కడ చూసినా హింసలూ, హత్యలూ, మానభంగాలూ, కులమత ద్వేషాలూ.. ఇలా దేనికీ తక్కువ లేదు.

మనవాళ్ళు చెబుతుంటారు, 'అరిషడ్వర్గాలకు మనం అతీతంగా వుండాలి' అని.

అలా వుంటే ఇలాటివేమీ జరగటానికి వీల్లేదు అంటారు కొందరు పెద్దలు.

ఇది మన భారతదేశంలోనే కాదు, ఇతర సంస్కృతులలోనూ, ఇతర మతాలలో కూడా 'అరిషడ్వర్గాలు' అనే పేరు మీద కాకపోయినా, వీటిలో కొన్నిటి గురించి అందరూ చెప్పేదే!

అంతేకాదు మతపరంగానే కాక, వ్యక్తిత్వ వికాసంలో, మానసిక శాస్త్రంలోనూ ఈనాటి సైబర్ యుగంలోని కొన్ని కంపెనీలలో హ్యూమన్ రిసోర్సెస్ డిపార్ట్మెంట్లలోనూ కూడా ఇలాటి కొన్ని విషయాల మీద చర్చలు కొంచెం ఎక్కువగా వినడుతూనే వున్నాయి.

అసలు 'అరిషడ్వర్గాలు' అంటే ఏమిటో చూద్దాం.

అవి కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు అనీ, వీటిని దూరంగా వుంచటం అవసరం అనీ చెబుతున్నాయి హిందూ మత గ్రంధాలు.

'ఈ భౌతిక ప్రపంచంలో వివిధ మనుష్యుల మధ్య బ్రతుకుతూ వున్నప్పుడు, మానసిక ఉద్రేకాలు సామాన్య మానవుడి మనుగడలో పెద్ద భాగం అయినప్పుడు, వాటికి దూరంగా వుండటం ఎంతో కష్టం కదూ!' అనేవారు కొందరున్నారు.

'ఇలాటివి చెప్పటం తేలికే, కానీ ఎంతమంది అవి పాటించగలుగుతున్నారు? కనీసం ఇలా నీతులు చెప్పే వారిలోనే ఎంతమంది వీటికి అతీతులు?' అనేవారు కొందరు వున్నారు.

అంతేకాదు 'ఎంతో వేగంగా పరుగెడుతున్న ఈనాటి భౌతిక జీవన పోరాటంలో గెలవటానికి, అలా నీతుల గీతలు గీసుకుని వుండటం అవసరమా?' అని ప్రశ్నించే వారు ఇంకొందరు.

ఈ విషయాన్నే కొంచెం విశ్లేషించి చూద్దాం.

కామం అంటే ఎన్నో అర్థాలున్నాయి, వాటిల్లో కోరిక అనేది ఒకటి ముఖ్యంగా కనపడుతుంది. కోరికలు ఎన్నో రకాలు. మనిషిగా పుట్టిన ప్రతివాడు సుఖంగా బ్రతకాలని కోరుకుంటాడు. తన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలని కోరుకుంటాడు. తనకంటూ ఒక సంసారాన్ని ఏర్పరచుకోవాలని కోరుకుంటాడు. అందరూ సుఖంగా వుండాలని కోరుకుంటాడు. దానిలో తప్పేమిటి అనేది ఈనాటి ఒక వాదన.

కామానికి ఇంకో అర్థం కూడా కనిపిస్తుంది. అదే స్త్రీ పురుషుల మధ్య వుండే లైంగిక వాంఛ. దానివల్లే సంతానం. వంశాభివృద్ధి. మరి దానికి అతీతంగా వుండవలసిన అవసరం వుందా అని ఒక ప్రశ్న.

# 4. వైద్యో నారాయణో హరిః

ఈమధ్య టీవీ చూస్తుంటే, వెంటనే నా దృష్టిని ఆకర్షించినది ఒక మందుల ప్రకటన.

అదేదో డయబీటిస్ మందు. దాంట్లో నాకు నచ్చని ముఖ్యంగా మూడు అభ్యంతరాలు.

మొదటిది వాళ్ళు ముందే చెప్పారు, ఈ ప్రకటనలో కనపడేవారు నటులు, నిజమైన రోగులు కాదు అని.

ఆ ప్రకటనలో కనపడ్డ ఒకావిడ, ఒకాయన మాత్రం మహా గొప్ప నటులు.

“నాకు మధుమేహ వ్యాధి పదేళ్ళుగా వుంది. ఎంతో బరువు తగ్గిపోయాను. ఆరోగ్యం పాడయిపోతున్నదని ఒకటే బెంగగా వుంది. మొన్ననే మా డాక్టర్ ఈ ‘డంకుఢమా’ అనే మాత్రలు వ్రాసి ఇచ్చాడు. నిన్ననే ఒక మాత్ర వేసుకున్నానా, నా వ్యాధి ఇవాళే ఇట్టే తగ్గిపోయింది. మళ్ళీ ఒక మామూలు మనిషినయాను. మీరు కూడా మీ డాక్టర్ని వెంటనే కలిసి ‘డంకుఢమా’ మాత్రలు వ్రాసివ్వమని చెప్పండి’ అన్నది ఆవిడ ముఖమంతా నవ్వు పులుమేసుకుని.

తర్వాత వచ్చిన నటుడు కూడా తన పాత్రలో జీవించి, ‘తను చచ్చిపోబోతుంటే, డాక్టర్ అప్పుడే పోవద్దని చెప్పి ఈ ‘డంకుఢమా’ మాత్రలు వ్రాసి ఇచ్చాడనీ, అవి వేసుకోగానే తన వ్యాధి డభేల్మని పారిపోయిందని, తనని నమ్మాలనీ, మీ డాక్టర్ని కూడా కలిసి ఈ మందే వాడమనీ’ గొప్పగా నటించి మరీ చెప్పాడు.

అంటే నటుల చేత వాళ్ళే నిజమైన రోగులుగా నటింప చేసి, మాటలూ పాటలూ వ్రాసి, వారికి ఈ మందుతో వ్యాధి తగ్గిపోయి, వైకుంఠ ప్రాప్తి జరిగినట్టు చెబుతున్నారన్నమాట. ఇది నా మొదటి అభ్యంతరం. అంటే ఈ ప్రకటనలో నిజం ఎంతవుందో నేతి బీరకాయలో నెయ్యి అంతే వుందన్నమాట!

చిన్న పిల్లలు ఏ బొమ్మనో, తాయిలాన్నో టీవీలో చూసి, వాళ్ల నాన్నని అడిగి కొనుక్కున్నట్టు, డాక్టర్ చేత ప్రిస్క్రిప్షన్ వ్రాయించుకుని, మింగమని చెబుతున్నారు. ఇదే నా రెండవ అభ్యంతరం.

ఇక్కడ గమ్మత్తు ఏమిటంటే, మెడిసిన్ కాకుండా ఇంజనీరింగ్ చదివిన నాకన్నా, నాలాటి వారికన్నా, అది చదివిన డాక్టర్లకే ఏ మందు మంచిదో, రోగ నిర్ధారణకు ఏ మందు సరైనదో తెలుస్తుంది. కానీ నేనే డాక్టర్ దగ్గరికి వెళ్ళి, 'డాక్టర్ గారూ, డాక్టర్ గారూ, నాకు ఈ మందు వ్రాసి ఇవ్వరూ. టీవీలో చూశాను, ఒకాయనకీ, ఒకావిడకీ అట్టే వేసుకుంటే, ఇట్టే తగ్గిపోయింది!' అని ఎలా చెప్పను?

ఇక మూడో అభ్యంతరం ఏమిటంటే, ఆ ప్రకటన పూర్తిగా పూర్తవకుండానే, నిశ్శబ్దంగా వెడుతున్న బులెట్ ట్రైన్ లాగా - వినపడీ వినపడకుండా, కనపడీ కనపడకుండా, మనవేపు ఎక్కాలు బట్టీ పట్టి - రెండొకట్లు రెండు, రెండ్రెళ్ళు నాలుగు, రెండ్మూళ్ళారు, రెంణాళ్ళెనిమిది.. అని అప్పజెప్పే కుర్రాడిలా ఒకాయన గబగబా మూడు వందల ఇరవై మైళ్ళ స్పీడులో చెబుతున్నాడు. ఏమని?

'మీరు ఈ మందు వేసుకుంటే మీకు జలుబూ, తుమ్ములూ రావచ్చు, కాలు నొప్పి, కీలు నొప్పి రావచ్చు, కంటి నొప్పి, తుంటి నొప్పి రావచ్చు, రక్త ప్రసరణ తగ్గితే తగ్గవచ్చు, పెరిగితే పెరగవచ్చు, నోట మాట రాకపోవచ్చు, నోటి పళ్ళు రాలిపోవచ్చు, బరువు పెరగా వచ్చు, తరగా

# ౬. భూగోళం బ్రద్దలవుతున్నది!

అనగా అనగా ఒక రాజుగారు. ఆయనకి తెలియకుండా రాజకుమార్తెకి ఒక వెర్రిబాగులవాడినిచ్చి పెళ్లి చేయాలని అలాటి వాడి కోసం వెతుకుతున్నారుట. దానికి కారణం, ఈ రోజుల్లోలాగానే అప్పుడు కూడా పదవీ వ్యామోహాలు.

ఒకచోట ఎత్తైన చెట్టు మీద కూర్చుని, తను కూర్చున్న కొమ్మని తనే నరుక్కుంటున్నాడుట ఒక అసలు సిసలైన వెర్రిబాగులవాడు. కొమ్మ విరిగితే తను క్రింద పడి చనిపోతాడని కూడా ఆలోచనలేని ఒక వెర్రి వెంగళప్ప చేస్తున్న పని అది.

తర్వాత అతన్ని మించిన మహాగొప్ప వెర్రివాడెవరూ వుండరని, అతన్నే రాజకుమారికి ఇచ్చి పెళ్లి చేశారనీ, కాళికాదేవి అనుగ్రహం వల్ల అతనే మహాకవి కాళిదాసు అయాడనీ మనకొక కథ తెలుసు. ఈ కథ నిజమో, కల్పితమో తెలియదు కానీ, 'వెర్రిబాగులవాడు' అనే మాటకి మాత్రం మంచి నిర్వచనం చెబుతుంది.

ఇలా తాము కూర్చున్న చెట్టుకొమ్మని తామే నరుక్కుని, చావుని కొనితెచ్చుకునే వెర్రిబాగుల వాళ్ళు మరి ఈ సాంకేతిక యుగంలో కూడా వుంటారా అని ప్రశ్న. ఉన్నారా ఏమిటి, వున్నారు.

అంతకన్నా పెద్ద వెర్రిబాగులవాళ్ళం మీరూ, నేనూ, మనందరి చుట్టూ వున్న ఈనాటి ప్రపంచ ప్రజానీకం.

కోపం తెచ్చుకోకండి, ఆమాట ఎందుకు అన్నానో కొంచెం ఓపిక పడితే మీకే తెలుస్తుంది.

౦ ౦ ౦

ఇప్పటిదాకా మన ఖగోళ శాస్త్రజ్ఞులు, నక్షత్ర శాస్త్రజ్ఞులు తమ పరిశోధనల ద్వారా కనుక్కున్నదేమిటంటే, ఈ విశాలవిశ్వానికి దాదాపు పధ్నాలుగు బిలియన్ సంవత్సరాల పైన వయసున్నది అని. దరిమిలా భూమి లాటి ఈనాటి మన కక్ష్యలోని గ్రహాలు, గ్రహాలుగా కాక చల్లటి ధూళి, దుమ్ముతో కూడిన మేఘాలుగా అంతరిక్షంలో తిరుగుతూ వుండేవని తెలుస్తున్నది. క్రమంగా ఈ ధూళి, దుమ్ము ఒకదానికొకటి ఆకర్షించబడి, ఒక చోట చేరి తన చుట్టూ తనే తిరిగే ఒక పెద్ద పళ్ళెంలా (Spinning Disk) రూపాంతరం చెందింది. కొన్నాళ్ళకి వాటి మీద వుండే, రకరకాల వాయువులు, మండుతున్న ఘనపదార్థాలూ ఆ వేడికి కలిసిపోయి చిన్న చిన్న గ్రహాలుగా తయారయాయి. వాటికి మధ్యలో వున్నది సూర్యుడు అనే నక్షత్రమయితే, దాని చుట్టూ భూమి, అంగారకం, శుక్రగ్రహం మొదలైనవి అవతరించాయి. ఇలా జరిగింది దాదాపు నాలుగు బిలియన్ల సంవత్సరాల క్రితం. (ఇక్కడ మనం తెలుసుకొన వలసింది ఏమిటంటే, నక్షత్రాలు అంటే స్వయం ప్రకాశంగలవి. గ్రహాలకి వెలుతురు ఇచ్చేవే నక్షత్రాలు).

అప్పుడు మన భూగ్రహం మీద ఇప్పటిలా ప్రాణవాయువుగానీ, నీరుగానీ లేదు. ఎన్నోరకాల వాయువులతో వేడిగా మండిపడుతూ వుండేది భూమి. కాలక్రమేణా భూమికి గుద్దుకున్న చిన్నచిన్న గ్రహాల ద్వారా భూమి మీదకి నీరు చేరి నదులుగా, తర్వాత సముద్రాలుగా మారాయి. మూడున్నర బిలియన్ల సంవత్సరాల క్రితం భూమి మీద ప్రాణకోటి, అంటే ఒకే ఒక జీవకణంగల ప్రాణం (Single Cell Life) మొదలైంది. రెండు బిలియన్ల సంవత్సరాల క్రితం పత్రహరిత జీవనం (Photosynthetic Life) ఆరంభమైంది. దానితో భూమి మీద ప్రాణవాయువు పెరిగి, మిగతా జీవరాసులు బ్రతికే అవకాశం కలిగింది.

# 8. సామ్యోకడిది - సోకొకడిది!

ఈ మధ్యన నా తెలుగు కథలకి ఇంగ్లీష్ అనువాదం చేసిన పదమూడు కథల పుస్తకం విడుదల చేశాం.

ఇది ఎప్పటినించో, అంటే నా అమెరికా బేతాళుడి కథల పుస్తకం (ఒకే రచయిత వ్రాసిన మొట్టమొదటి తెలుగు డయాస్పొరా కథల పుస్తకం) విడుదల అయినప్పటినించీ, అమెరికన్ మిత్రులూ, తెలుగేతర మిత్రులూ బంధువులూ, ముఖ్యంగా కొందరు తెలుగు బడి పిల్లల కోరిక మేర అందించిన నా అనువాద కథల పుస్తకం ఇది.

ఇది విడుదల అయాక, కొందరు అమెరికన్ మిత్రులు నా పుస్తకం కావాలంటే, వాళ్ళతో కలసి పదిరోజుల క్రితం లంచికి వెళ్ళాను. ముప్పై ఏళ్ళుగా నాకు మంచి స్నేహితుడైన డగ్ అడిగాడు, 'తెలుగులో నీ పుస్తకాలు ఎన్ని ప్రచురించారు?' అని.

'ప్రింటు పుస్తకాల్లో ఇది పధ్నాలుగవది. తొమ్మిది ఈ-పుస్తకాలు కూడా రకరకాల వెబ్ సైట్లలో వున్నాయి' అన్నాను.

'అయితే నీ పుస్తకాల అమ్మకాలతో నువ్వొక మిలియనీరువి అయిపోయావన్నమాట. ఇంకా ఎందుకు అనవసరంగా ఉద్యోగం చేస్తున్నావ్?' అన్నాడు నవ్వుతూ, అతని సహజ ధోరణిలో.

'అవును, నేను కూడా ఇంగ్లీషులో ఏ ఓజే సింప్సన్ మీదో, ట్రంపు మీదో కొన్ని సెన్సేషనల్ పుస్తకాలు ఇంగ్లీషులో వ్రాస్తే నువ్వన్నట్టు మిలియనీర్నై, ఉద్యోగం మానేసేవాడిని. కానీ తెలుగు పుస్తక ప్రచురణల కథ పూర్తిగా వేరు' అని నవ్వి వూరుకున్నాను, అతనితో మన ఘోష వెళ్ళబెట్టుకోవటమెందుకని.

ఇదేమీ కొత్త విషయం కాదు. ఎన్నాళ్ళనించో కళ్ళారా చూస్తున్నది, సాటి రచయితల అనుభవాలు చదివినవి, నేను అనుభవిస్తున్నది, నాలాటి సాటి రచయితలతో తరచుగా చర్చిస్తున్నదీ.

కొన్నిటికి చర్చలే వుంటాయి, ప్రశ్నలే వుంటాయి, పరిష్కారాలు వుండవు. తర్వాత ఆ విషయం మీద ఎన్నో రకాలుగా ఆలోచిస్తున్నాను. మేము 1970లలో కేరళలో వున్నప్పుడు తిరువనంతపుతరంనించి ప్రచురింపబడే 'మలయాళ మనోరమ' Indian Express, Times of India లాటి ఇంగ్లీష్ దినపత్రికలని కూడా దాటేసి, దేశమంతటి అన్ని భాషల దినపత్రికలలోను ప్రథమ స్థానంలో వుండేది. అప్పుడే కాదు, ఇప్పటి దాకా కూడా ఆ ప్రథమ స్థానం అలాగే వుంది. అలాగే హిందీ, బెంగాలీ, గుజరాతీ, తమిళ్, కన్నడ, మలయాళం పుస్తకాలకి ఈరోజునా ఎంతో ఆదరణ లభిస్తున్నది. మరి తెలుగు సాహిత్యం? ఆ ఆలోచనలే ఈ వ్యాస రచనకి స్పందన.

ఈ వ్యాసం నా గురించీ, నా పుస్తకాల గురించి కానే కాదు. ఈనాటి అందరు తెలుగు రచయితలూ, వారి రచనల గురించి.

ఈ వ్యాసం ఎలా మొదలుపెట్టాలా అని ఆలోచిస్తుంటే, కొన్ని దశాబ్దాలు వెనక్కి వెళ్ళక తప్పటంలేదు.

o o o

1950వ దశాబ్దంలో నేను గుంటూరు మాజేటి గురవయ్యగారి స్కూల్లో చదివేవాడిని. అక్కడ గురువులు అందరూ చదువు ఎంత బాగా చెప్పేవారంటే, నేను క్లాసులో చెప్పేది విని మళ్ళీ పరీక్షల ముందే అవి నెమరేసుకుని వెళ్ళేవాడిని. నేను బట్టీ విక్రమార్కుడిని కాదు మరి! అందుకని నాకు మిగతా పనులకి ఎంతో సమయం దొరికేది. మా ఇంటి పక్కనే డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీ వుండేది. స్కూల్ లేనప్పుడల్లా నేను క్రికెట్

# 10. ‘స్వర్ణయుగ స్వర మాధురి’

ఈ వ్యాసంలో ఆనాటి మన తెలుగు చలన చిత్ర స్వర్ణయుగం గురించి చెప్పటం లేదు. ఎందుకంటే అది చాల విస్తారమైనది. 1930లలో మొదలై, 1940లలో పుంజుకుని, 1950లలో స్వర్ణయుగ ప్రారంభానికి నాంది అయింది. దాదాపు ఆ స్వర్ణయుగం 1980వ దశాబ్దం మొదటి దాకా ఒక వెలుగు వెలిగింది. తర్వాత కొన్ని మంచి చిత్రాలు వచ్చాయి కానీ, లాభాపేక్షతో మాత్రమే తీసిన మిగతా చిత్రాలు చూస్తే, చిత్రసీమలో చిత్ర నిర్మాణ విలువలు కుంటుపడ్డాయని తెలిసిపోతుంది. దాని తర్వాత పాశ్చాత్య దేశాల ప్రభావం వల్లా, ప్రేక్షకులకన్నా వారి డబ్బు మీదే వ్యామోహం ఎక్కువ అవటం వల్లా, త్వరగా ఏదో తీయాలనే తపన వల్లా, మన తెలుగు చలనచిత్ర పరిశ్రమలో, అప్పుడప్పుడూ ముగ్గురు నలుగురు దర్శకులు తీసిన మంచి చిత్రాలు తప్ప, ఆ స్వర్ణ యుగ ఛాయలు పూర్తిగా కనుమరుగైపోయాయి. 2000 సంవత్సరం, దాని తర్వాత వ్యాకుల రాజకీయాలు మాయం అయిపోయి, బహిరంగంగానే పూర్తిగా కుల రాజకీయాల మయం అయిపోయింది. దరిమిలా సినిమా వారి కొడుకుల, తమ్ముళ్ళ, మనవల వారసత్వ యుగం వచ్చాక తారల నటన కొరతతో, తెలుగు సినిమా రంగం పూర్తిగా దిగజారిపోయింది. దానివల్ల నవలా చిత్రాలు, కథా ప్రధానమైన చిత్రాలు కరువైపోయాయి. ఒకే కథతో ఎన్నో చిత్రాలు వచ్చాయి. ఆ వెలితిని పూడ్చటానికి ఒకే మూసలో హింస, మితిమించిన శృంగారం, బొడ్డు చిత్రాల కోసం హిందీ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Satyanveshana**

* * *